# బి ఎస్ ఎన్ ఎల్ ను వ్యూహాత్మకంగా అమ్మాలనే ప్రతిపాదనకు వ్యతిరేకంగా 03-08-2016 న జిల్లా కేంద్రాల్లో మూకుమ్మడి ప్రదర్శనలు చేయండి

ఇటీవల "నీతి ఆయోగ్" ప్రధాని మోడి గారికి సమర్పించిన మెమోరాండంలో 74 ప్రభుత్వ రంగ సంస్థల్లో కొన్నింటిని , వ్యూహాత్మకంగా అమ్మివేయాలని లేదా నష్టాల్లో వున్న వాటిని అమ్మివేయాలని ప్రతిపాదన చేసింది . coal India, NMDC,MOIL.MMTC.NALCO, Bharath Electronics, National Fertilizers లాంటి 15 పబ్లిక్ రంగ సంస్థల్లో వాటాలను అమ్మివేయాలనే నిర్ణయించింది. 2016-17 ఆర్థిక సంవత్స రానికి రూ.56,500/-కోట్లు సంపాదించాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం .రూ.36,000/-కొంత వాటాను ప్రైవేటుకు అమ్మడం , మిగిలిన రూ. 20,500/- వ్యూహాత్మక అమ్మకం ద్వారా సంపాదించాలని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ గారు మీడియా ద్వారా ప్రకటించడం జరిగింది. ఇటీవల తేదీ 20-07-2016 మీడియాల్లో వచ్చిన వార్తలని బట్టి BSNL, MTNL సంస్థలను కూడా వ్యూహాత్మ భాగస్వామికి అమ్మివేయాలనే ప్రతిపాదన వచ్చినట్లు తెలిసింది.అదేమీడియాల్లో అటువంటి ప్రతిపాదన ఏమిలేదని వార్తలొచ్చి నాయి. తాత్కాలికంగా ప్రభుత్వం "అటువంటి ప్రతిపాదన ఏమిలేదని" చెప్పినప్పటికి , అసలు ప్రమాదం పొంచివుందనేది వాస్తవం . డిపిఇ 2015 అక్టోబరు లో ఇచ్చిన గైడ్ లైన్ల ప్రకారం వరుసగా 3 సంవత్సరాలు నష్టాలలో వున్న ప్రభుత్వ రంగ సంస్థలను పాక్షికముగా జబ్బు పడిన సంస్థలుగా ప్రకటించి వాటిని పునరుద్ధరించే పేరుతో వ్యూహాత్మ అమ్మకానికి పెట్టటం తదితర చర్యలు చేపట్టాలి. బి ఎస్ ఎన్ ఎల్ ను కూడా వరుసగా నష్టాలు వస్తున్నాయనే పేరుతో ఈ విధముగా చేసే పరిస్థితి వున్నది.

తేదీ 25-07-2016 న ఫోరం ఆఫ్ యూనియన్స్ అండ్ అస్సోసియేషన్స్ సమావేశమై ఈ ప్రతిపాదనను వ్యతిరేకించాలని నిర్ణయించడం జరిగింది. తేదీ 26-07-2016 న MTNL యూనియన్స్ అస్సోసియేషన్స్ ను సంప్రదించిన తరువాత, తేదీ 03-08-2016 న దేశవ్యాప్తంగా, మూకుమ్మడి ప్రదర్శన ద్వారా ఇటువంటి ప్రతిపాదనలను వ్యతిరేకించాలని తీర్మానం చేశాయి.

మన బిఎస్ఎన్ఎల్ సంస్థ నష్టాలకు దారితీసిన పరిస్థితులకు కారణం కేంద్ర ప్రభుత్వం విధానాలనే విషయాన్ని గమనించాలి . 2007-2012 మధ్యకాలంలో మొబైల్ విస్తరణకోసం ,45 మిలియన్ల ఎక్విప్మెంట్ కోసం టెండర్లను వేస్తే కమ్యూనికేసన్స్ మంత్రి గారు రద్దు చేశారు. తరువాత 93 మిలియన్స్ ఎక్విప్మెంట్ కోసం జరిగిన టెండర్లను రద్దు చేశారు. ఫలితంగా 2009-10 నుండి వరుస నష్టాలొస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ ం ఎన్నోఅడ్డంకులను సృష్టిస్తున్నాబిఎస్ఎన్ఎల్ ఈ దేశ సామాన్య ప్రజలకు , మారుమూల ప్రాంతాల్లో మెరుగైన సేవలు అందిస్తూనే వుంది. ప్రైవేటుటెలికాం ఆపరేటర్లు తమ ఇష్టా రాజ్యాంగ ధరలు పెంచకుండా , మార్కెట్లో చౌక ధరలకు బిఎస్ఎన్ఎల్ సేవలు అందిస్తుంది. దేశవ్యాప్తంగా రూ.20,000 కోట్లు వెచ్చించి , మారు మూల కొండ ప్రాంతాల్లో , దేశ సరిహద్దుల్లో సేవలుఅందిస్తుంది . వేల కోట్ల రూపాయలు నష్టాలొస్తున్నా కూడా , ప్రభుత్వ సహకారం లేకున్నా దేశ ప్రజలకోసం , రక్షణకోసం నిస్వార్థంగా సేవలు అందిస్తున్నది ఒక్క బిఎస్ఎన్ఎల్ మాత్రమే .
ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు , భూకంపాలు , తుఫానులు సంభవించినప్పుడు , యే ప్రైవేటు టెలికాం సంస్థలు ముందుకు రాలేదు . ఆంధ్ర ప్రదేశ్ ,ఉత్తరాఖండ్ తమిళనాడు, చెన్నై లలో తుఫాను సంభవించినప్పుడు, జమ్ము&కాశ్మీర్ లో భూకంపం సంభవించినప్పుడు ,నిస్వార్థంగా సేవలు అందించింది బిఎస్ఎన్ఎల్ మాత్రమేనని అందరికీతెలిసిం దే. ప్రకృతి విపత్కర పరిస్తితుల్లో ఏ ఒక్క ప్రైవేటు టెలికాం కంపెనీలు ముందుకు రాలేదు . నష్టాలతో నిమిత్తం లేకుండా , ఈ దేశ సమగ్రత కోసం , సామాన్య ప్రజలకోసం

పనిచేస్తున్నది ఒక్క బిఎస్ఎన్ఎల్ మాత్రమే .ఇట్టి బిఎస్ఎన్ఎల్ 100 శాతం ప్రభుత్వ రంగం లోనే వుండాలని ఫోరం ఆఫ్ యూనియన్స్ అండ్ అస్సోసియేషన్స్ డిమాండ్ చేస్తున్నాయి .

గతంలో "కస్టమర్స్ డిలైట్ ఇయర్" ద్వారా ఈ దేశ ప్రజలకు సేవలు అందించింది . ఈ సంవత్సరం జనవరిలో "Service With A Smile"(SWAS) ద్వారా పోటీ ప్రపంచంలో , బిఎస్ఎన్ఎల్ సంస్థ చౌక ధరలకు , సామాన్యునికి అందుబాటులో వుంది. ఫోరం తీసుకున్న నిర్ణయాల వలన ఈ రోజు ఆపరేషన్ ప్రాఫిట్స్ లోకి వచ్చింది . 2014-15 గాను రూ.672 కోట్లు , 2015-16 గాను రూ.2400 కోట్లు వస్తుందని అంచనా . వచ్చే రెండు ,మూడేళ్లలో బిఎస్ఎన్ఎల్ లాభాలదిశగా వృదిచెందుతుంది . ఇటువంటి బిఎస్ఎన్ఎల్ సంస్థను వ్యూహాత్మక అమ్మకం పేరుతో ప్రైవేటు కంపెనీలకు అమ్మడాన్ని ఫోరం ఆఫ్ యూనియన్స్ అండ్ అస్సోసియేషన్స్ వ్యతిరేకిస్తున్నాయి. బి ఎస్ ఎన్ ఎల్ ను అమ్మే ప్రతిపాదనలను విరమించుకోవాలని , కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి .

కాబట్టి ఈ పిలుపులననుసరించి 3.8.2016 న అన్ని జిల్లాలలో ఫోరంలో వున్న ఎస్ ఎన్ ఇఏ, ఏఐబిఎస్ ఎన్ ఎల్ ఇ ఏ, ఏఐజిఇటిఓఏ లను కలుపుకుని ఈ ప్రదర్శనలను జయప్రదం చేసేందుకు బి ఎస్ ఎన్ ఎల్ ఇ యు జిల్లా కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలి. ఎన్ ఎఫ్ టి ఇ తదితర యూనియన్లు ఫోరంలో లేనప్పటికి కలిసి రమ్మని విజ్ఞప్తి చేయండి. ప్రదర్శనలను జయప్రదంగా నిర్వహించండి.